నమస్తే తెలంగాణ

వికారాబాద్

I | హైదరాబాద్, సోమవారం 15 ఏప్రిల్ 2024 | VIKARABAD


## విస్తృతంగా తనిఖీలు

### రూ. 13.72 కోట్ల నగదు సీజ్.!



సిటీబ్యూరో, ఏప్రిల్ 14 (నమస్తే తెలంగాణ): లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో ఎన్‌ఫోర్స్‌మెంట్, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు గ్రేటర్ వ్యాప్తంగా విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నాయి. ఇందులో భాగంగా ఎన్నికల కోడ్ వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకు ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్ రూ.13.72 కోట్ల నగదును సీజ్ చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి, జీహెచ్ఎంసీ కమిషనర్ రొనాల్డ్ రాస్ తెలిపారు. కోటీ 88 లక్షల విలువజేసే ఇతర వస్తువులు, 20,090 లీటర్ల అక్రమ మద్యాన్ని పట్టుకున్నట్లు కమిషనర్ తెలిపారు. 167 కేసులు నమోదు చేసి, 161 మందిని అరెస్టు చేశామన్నారు. నగదు, ఇతర వస్తువులపై 340 ఫిర్యాదులు రాగా.. పరిశీలించి పరిష్కరించామన్నారు. 221 ఎఫ్ఐఆర్‌లు నమోదు చేశారని, 2,686 లైసెన్స్ ఆయుధాలను డిపాజిట్ చేశారని జిల్లా ఎన్నికల అధికారి తెలిపారు. తాజాగా.. గడిచిన 24 గంటల వ్యవధిలో రూ.26.91 లక్షల నగదు, రూ. 33,839 విలువైన వస్తువులను పట్టుకొని, సీజ్ చేసినట్లు చెప్పారు.

# లాస్ట్ చాన్స్..




**నేటితో ముగియనున్న కొత్త ఓటరుగా నమోదుకు గడువు**

- మీసేవ, ఆన్‌లైన్, తహసీల్దార్ కార్యాలయాల్లో దరఖాస్తుకు అవకాశం
- ఈనెల 25న అనుబంధ ఓటరు జాబితా విడుదల
- జిల్లాలో కొత్తగా 20 వేల మంది ఓటర్లు పెరిగే అవకాశం
- తుది జాబితా ప్రకారం జిల్లాలో 9,84,068 మంది ఓటర్లు
- ఈనెల 18 నుంచి 25 వరకు నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ
- ఆయా నియోజకవర్గాల స్ట్రాంగ్‌రూంలకు చేరిన సరిపడా ఈవీఎంలు

వికారాబాద్, ఏప్రిల్ 14 (నమస్తే తెలంగాణ) : ఓటరు నమోదుకు అర్హులకు ఎన్నికల సం ఘం చివరి అవకాశాన్నిచ్చింది. పార్లమెంట్ ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకునేందుకు..కొత్త ఓటరుగా తమ పేరును నమోదు చేయించుకునేందుకు నేటితో గడువు ముగి యనున్నది. 18 ఏండ్లు నిండిన వారు ఆన్‌లైన్(ceotelangana.in)తోపాటు మీసేవ ద్వారా కూడా ఓటరుగా నమోదు చేసుకోవచ్చు. పేరు, అడ్రస్ తదితర తప్పులుంటే ఆన్‌లైన్ లేదా తహసీల్దార్, ఆర్డీవో కార్యాలయాలకెళ్లి సరిదిద్దుకోవచ్చు. అదేవిధంగా కొత్త ఓటరుగా నమోదు చేసుకున్న దరఖాస్తులతోపాటు మార్పులు, చేర్పులకు సంబంధించిన అప్లికేషన్లను జిల్లా ఎన్నికల యంత్రాంగం రేపటి నుంచి పరిశీలించనున్నది. ఈనెల 25 లోగా వాటిని పూర్తి చేసి.. అనుబంధ ఓటరు జాబితాను విడుదల చేయనున్నది. మరోవైపు పార్లమెంట్ ఎన్నికల నోటిఫికేషన్ ఈనెల 18న విడుదల కానున్నది. ఆ రోజు నుంచే నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ప్రారంభమై ఈనెల 25 వరకు కొనసాగనున్నది.

### కొత్తగా 20 వేల వరకు ఓటర్లు పెరిగే అవకాశం..

పార్లమెంట్ ఎన్నికల షెడ్యూల్ వచ్చిన తర్వాత జిల్లాలో కొత్త ఓటర్లుగా అర్హుల నుంచి అధిక మొత్తంలో దరఖాస్తులు వచ్చినట్లు ఎన్నికల అధికారులు వెల్లడించారు. జిల్లాలో కొత్తగా 20 వేల వరకు ఓటర్లు పెరిగే అవకాశమున్నది. దీనినిబట్టి జిల్లాలో ఓటర్ల సంఖ్య 10 లక్షలకు చేరనున్నది. అయితే ప్రస్తుతం జిల్లాలోని వికారాబాద్, పరిగి, కొడంగల్ తాండూరు నియోజకవర్గాల్లో మొత్తం ఓటర్లు 9,84,068 మంది ఉన్నారు. వారిలో పురుషులు 4,86,109 మంది కాగా మహిళలు 4,97,920 మంది, ఇతరులు 39 మంది ఉన్నారు. అయితే జిల్లాలో అత్యధికంగా పరిగి నియోజకవర్గంలో మొత్తం ఓటర్లు 2,66, 273 మంది ఉండగా.. వారిలో పురుషులు 1,33,625మంది, మహిళలు 1,32,639 మంది, ఇతరులు 9మంది ఉన్నారు. అలాగే వికారాబాద్ సెగ్మెంట్‌లో మొత్తం ఓటర్లు 2, 31,679 మందిలో పురుషులు 1,15,019 మంది, మహిళలు 1,16,647 మంది, ఇతరులు 13మంది ఉన్నారు. తాండూరు సెగ్మెంట్‌లో మొత్తం ఓటర్లు 2,43,849 మంది ఉండగా..పురుషులు 1,18,228 మంది, మహిళలు 1,25,614మంది, ఇతరులు ఏడు గురున్నారు.



కొడంగల్ సెగ్మెంట్‌లో మొత్తం ఓటర్లు 2,42,267 మంది ఉండగా.. పురుషులు 1,19,237 మంది, మహిళలు 1,23,020 మంది, ఇతరులు 10 మంది ఉన్నారు.

### నియోజకవర్గాల స్ట్రాంగ్‌రూంలలో ఈవీఎంలు

జిల్లాలోని వికారాబాద్, తాండూరు, పరిగి, కొడంగల్ నియోజకవర్గాలకు అధికారులు సరిపడా ఈవీఎంలను తరలించారు. ఈవీఎంలలో సాంకేతిక సమస్యలు తలెత్తితే వెంటనే మరో ఈవీఎంను ఏర్పాటు చేసేందుకు ప్రతి పోలింగ్ కేంద్రానికీ 25 శాతం అదనంగా బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు, 40 శాతం అదనంగా వీవీప్యాట్లను సిద్ధం చేసి తరలించారు. పరిగి నియోజకవర్గంలో 305 పోలింగ్ కేంద్రాలుండగా, కంట్రోల్ యూని ట్లు, బ్యాలెట్ యూనిట్లు–381, వీవీ ప్యాట్లు–427లను తరలించారు. అదేవిధంగా వికారాబాద్ సెగ్మెంట్‌లో 284 పోలింగ్ కేంద్రాలుండగా, 355–కంట్రోల్, బ్యాలెట్ యూని ట్లు, 397–వీవీప్యాట్లను, తాండూరు సెగ్మెంట్‌లో 277 పోలింగ్ కేంద్రాలుండగా, 346–బ్యాలెట్, కంట్రోల్ యూనిట్లు, 397–వీవీప్యాట్లను .. కొడంగల్ సెగ్మెంట్‌లో 282 పోలింగ్ కేంద్రాలుండగా, పోలింగ్ కేంద్రాలకు అదనంగా 352–కంట్రోల్ యూనిట్లు, బ్యాలెట్ యూనిట్లు, 394–వీవీప్యాట్లను కొడంగల్ ప్రభుత్వ జూనియర్ కాలేజీలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్‌రూంకు తరలించి భద్రపర్చారు.

### బీసీనేత కాసానిని గెలిపించుకుందాం..



బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి గత 45 ఏండ్లుగా కాసాని జ్ఞానేశ్వర్ కృషి చేస్తున్నారు. ఆయన్ను రానున్న ఎన్నికల్లో ఎంపీగా గెలిపించుకుంటే బీసీలకు అన్ని విధాలా న్యాయం జరుగుతుంది. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పార్లమెంట్ ఎన్నికల్లో బీసీలకు ఆరు ఎంపీ సీట్లు కేటాయించడం చాలా సంతోషకరం. జనాభాలో అత్యధికంగా ఉన్న బీసీలమంతా ఏకమై చేవెళ్ల ఎంపీగా కాసానిని గెలిపించుకుందాం..

*– మద్దూరి పాండు, బీసీనేత, షాబాద్ మండలం*

### బీసీల సత్తా ఏమిటో చూపాలి..



96 కులాలను ఏకతాటిపైకి తీసుకొచ్చి బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన గొప్ప నేత కాసాని జ్ఞానేశ్వర్. అలాంటి వ్యక్తికి కేసీఆర్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థిగా అవకాశం కల్పించడం చాలా సంతోషకరం. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బీసీలమంతా ఏకమై కాసానిని భారీ మెజార్టీతో గెలిపించి మన సత్తా ఏమిటో చూపాలి.

*– దొనికెల రాందేవ్‌యాదవ్, బీసీ నాయకుడు షాబాద్*

### బీసీల చైతన్యాన్ని చాటాలి..



బీసీలపై అహంకార పూరితంగా మాట్లాడుతున్న రాజకీయ పార్టీలు, నేతలకు తగిన బుద్ధి చెప్పాలి. అందుకోసం రానున్న లోక్‌సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ చేవెళ్ల అభ్యర్థి అయిన కాసాని జ్ఞానేశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించి మన సత్తా, ఐక్యతను చాటాలి. బీసీలు తలుచుకుంటే ఏదైనా సాధిస్తారని చూపాలి.

*– ఆంజనేయులు, పద్మశాలీ సంఘం గౌరవాధ్యక్షుడు, ఆల్విన్ కాలనీ డివిజన్*

### దురహంకార మాటలు సమంజసంకాదు



కాంగ్రెస్ నాయకులు బీసీ ఓటర్లపై అహంకార పూరితంగా మాట్లాడడం సమంజసం కాదు. చేవెళ్ల లోక్‌సభ నియోజకవర్గ పరిధిలోని బీసీలందరూ పార్టీలు, రాజకీయాలకు అతీతంగా రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బీసీ అభ్యర్థి అయిన కాసాని జ్ఞానేశ్వర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించుకుని మన సత్తా ఏమిటో అడ్డదిడ్డంగా మాట్లాడుతున్న నాయకులకు చూపాలి. దురహంకార మాటలు మాట్లాడే వారికి తగిన బుద్ధి చెప్పాలి.

*–తిరందాసు విష్ణు, బీసీ నేత, ఆల్విన్ కాలనీ డివిజన్*

### బీసీల సత్తా చూపుతాం



చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికల్లో బీసీల సత్తా చాటుతాం. కారు కూతలు కూస్తున్న మోహన్ రెడ్డి లాంటి వారికి తగిన గుణపాఠం చెప్తాం. బీసీలను చులకన చేసి మాట్లాడిన వారికి తాము ఏంటో చూపిస్తాం. మహేశ్వరం నియోజకవర్గంలో ఉన్న బీసీ కులాల సభ్యులంద రం ఏకమై కాసాని జ్ఞానేశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకుంటాం.

*– దశరథ, ముదిరాజ్ సంఘం నాయకుడు, వెంకటాపూర్, బడంగ్‌పేట*

### పార్టీలకతీతంగా గెలిపించుకోవాలి..



బీఆర్ఎస్ పార్టీ బీసీ ఉద్యమ నేత కాసాని జ్ఞానేశ్వర్‌కు చేవెళ్ల ఎంపీ టికెట్ ఇవ్వడం హర్షణీ యం. పార్టీలకతీతంగా అతడిని గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రతి బీసీపైనా ఉన్నది. బీసీల్లో ఉన్న 96 కులాల ఐక్యతకు కాసాని ఎంతో కృషి చేశారు. వచ్చిన అవకాశాన్ని వదులుకుంటే రానున్న రోజుల్లో ఏ పార్టీ కూడా బీసీలకు టికెట్ ఇచ్చేందుకు ముందుకు రాదు. బీసీలపై అడ్డదిడ్డంగా మాట్లాడితే చూస్తూ ఊరుకోం.. మోహన్‌రెడ్డి.. తస్మాత్ జాగ్రత్త .. బీసీల సత్తా చూపుతాం..

*–పెండ్యాల ఉమేశ్‌కుమార్, రాష్ట్ర వృత్తి దారుల సంఘం రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు*

### ఈ అవకాశాన్ని చేజార్చుకుంటే అరిగోసే..



బీసీల ఓట్లు లేనిదే ఏ నాయకుడూ ఎన్నికల్లో విజయం సాధించలేడు. సోషల్ మీడియా సాక్షిగా మోహన్‌రెడ్డి బీసీలను హేళన చేస్తూ మాట్లాడడం సమంజసం కాదు. బీసీ ఓటరులారా.. ఇకనైనా మేల్కొని బీసీ నాయకుడైన కాసాని జ్ఞానేశ్వర్‌ను రానున్న ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించుకుని మన ఐక్యతను చాటాల్సిన సమయం వచ్చింది. లేకపోతే అగ్రవర్ణాల వారు చేస్తున్న ఆరోపణలు నిజమవుతాయి.. అరిగోస తప్పదు.

*– చంద్రశేఖర్‌గౌడ్, బీసీ సంఘం నాయకుడు, బండ్లగూడ*



# బీసీల సత్తా చాటుతాం..

## చేవెళ్ల లోక్‌సభ ఎన్నికల్లో ఐక్యత చూపుదాం

### ఈ అవకాశాన్ని చేజార్చుకుంటే అరిగోసే అంటున్న బీసీలు

### కాంగ్రెస్ నేతల దురహంకార వ్యాఖ్యలపై బీసీ సంఘాల ఆగ్రహం

### లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు గుణపాఠం తప్పదని హెచ్చరిక

బీసీలపై కాంగ్రెస్ పార్టీ కత్తి దూస్తున్నది. ఆ పార్టీ నేతల దురహంకార మాటలే ఇందుకు నిదర్శనంగా నిలుస్తున్నాయి. దమ్ముంటే ఎన్నికల్లో బీసీ అభ్యర్థిని గెలిపించుకోవాలన్న కాంగ్రెస్ నేతలపై బీసీ సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు గుణపాఠం చెబుతామని బీసీ నేతలు స్పష్టం చేస్తున్నారు. చేవెళ్ల ఎంపీ స్థానంలో వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని సత్తా చాటాల్సిన సమయం వచ్చిందని బీసీ వర్గాలు పేర్కొంటున్నాయి. బీసీలకు టికెట్ల కేటాయింపులో వివక్ష చూపడమే కాకుండా..బీసీలను అణగదొక్కేందుకు కాం గ్రెస్ నేతలు చేస్తున్న కుటిల రాజకీయాలను ప్రస్తుత లోక్ సభ ఎన్నికల్లో తిప్పికొట్టాలని నేతలు పిలుపునిస్తున్నారు. బీఆర్ఎస్ పార్టీ మొదటి నుంచీ బీసీల సాధికారతకు పాటుపడుతున్నదని, ఆ పార్టీ అవకాశం కల్పించిన బీసీ అభ్యర్థిని ఎలాగైనా గెలిపించుకుని తీరాల్సిందేనని స్పష్టం చేస్తున్నారు. ఈ అవకాశాన్ని చేజార్చుకుంటే బీసీలు గోస పడక తప్పదని హెచ్చరిస్తున్నారు. ఎన్నికల్లో అందరూ సంఘటితమై పోరాడాల్సిన సమయం ఆసన్నమైందని, బీసీలంతా ఏకమై.. సత్తాచాటి అగ్రవర్ణాల నేతలకు ఎన్నికల్లో బుద్ధి చెబుదామని పిలుపునిస్తున్నారు.

*– రంగారెడ్డి, ఏప్రిల్ 14 (నమస్తే తెలంగాణ)*

### బీసీ నాయకుడిని గెలిపించుకుందాం



కొన్నేండ్లుగా బీసీలు రాజకీయంగా వెనుకబడి పోతున్నారు. జనాభాలో బీసీల సంఖ్య అధికంగా ఉన్నా.. పాలకుల్లో మాత్రం తక్కువగా ఉన్నది. బీసీలందరూ సమష్టిగా కృషి చేసి ఈ పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి అయిన కాసాని జ్ఞానేశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలి. ఆయన బీసీల అభివృద్ధికి ఎంతో కృషి చేశారు.

*– రమేశ్, నాయీబ్రాహ్మణుల సంఘం అధ్యక్షుడు, వికారాబాద్*

### బీసీలందరూ కాసానికే ఓటేయాలి..



రానున్న ఎన్నికల్లో కాసాని జ్ఞానేశ్వర్‌ను చేవెళ్ల నుంచి భారీ మెజార్టీతో గెలిపించుకోవాలి. ఆయన ఉమ్మడి రంగారెడ్డి జిల్లా అభ్యున్నతికి ఎంతో కృషి చేశారు. బడుగు, బలహీన వర్గాలకు అండగా నిలిచారు. అలాంటి వారు పార్లమెంట్‌లోకి వెళ్తే పేదల సమస్యలు పరిష్కరమవుతాయి. బీసీలందరూ కాసానికే ఓటేయాలి.

*– గుర్రంపల్లి యాదగిరి, అత్తాపూర్, బండ్లగూడ*

### బీసీలు ఏకమవ్వాలి..



బీసీలందరూ ఏకం కావాల్సిన సమయం వచ్చింది. బీసీలను కించపరిచేలా మాట్లాడిన మోహన్‌రెడ్డి లాంటి వారికి తగిన బుద్ధి చెప్పాలంటే రానున్న లోక్‌సభ ఎన్నికల్లో బీసీ అభ్యర్థి అయిన కాసాని జ్ఞానేశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలి. పార్టీలకతీతంగా ఏకమై మన సత్తాను చాటుదాం..

*– పటేల్ జగదీశ్వర్, వీరశైవ సమాజం నియోజకవర్గ అధ్యక్షుడు, పరిగి*

### బీసీల్లో పెరుగుతున్న ఐక్యత



బీసీల్లో ఇప్పుడిప్పుడే ఐక్యత వస్తున్నది. పాలకులు విభజించి పాలించడంతో ఐక్యత లోపించింది. బీసీలందరినీ ఏకతాటిపైకి తీసుకొచ్చేందుకు కృషి చేసిన కాసాని జ్ఞానేశ్వర్‌ను ఈ పార్లమెంట్ ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిపించుకోవాలి.

*– ముకుంద నాగేశ్వర్, రాష్ట్ర ముదిరాజ్ మహాసభ రాష్ట్ర కార్యదర్శి, పరిగి*

### వారికి తగిన బుద్ధి చెప్పాలి



బీసీలపై అగ్రవర్ణ నాయకుల వ్యాఖ్యలు సమంజసం కావు. బీసీల ఓట్లతో అధికారంలోకి వచ్చి.. బీసీలను అవమానపర్చేలా చులకనగా మాట్లాడడం తగదు. అగ్రవర్గాల వారికి తగిన బుద్ధి చెప్పాలంటే ఈ పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థి అయిన కాసాని జ్ఞానేశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకుని మన సత్తా చాటాలి.

*– వెంకటేశ్, దాచారం, వికారాబాద్*

### కాసాని విజయం ఖాయం



96 కులాల బీసీ ఐక్య వేదికను ఏర్పాటు చేసి అందరినీ ఒక్క తాటిపైకి తీసుకొచ్చిన కాసాని జ్ఞానేశ్వర్ గెలుపు ఖాయం. ఇప్పటివరకు చేవెళ్ల పార్లమెంట్‌లో బీసీలకు ఎంపీ టికెట్ దక్కలేదు. కేసీఆర్ బీసీలను గుర్తించి కాసానికి ఎంపీ టికెట్ కేటాయించడం హర్షణీయం. కులమతాకు అతీతంగా కారు గుర్తుకు ఓటేసి కాసానిని గెలిపించుకుందాం.

*– రవికాంత్, ముదిరాజ్ సంఘం తాండూరు నియోజకవర్గ అధ్యక్షుడు*

### కాసాని గెలుపు.. బీసీల అభివృద్ధికి మలుపు



కాసాని గెలుపు.. బీసీల అభివృద్ధికి మలుపు. బడుగు, బలహీన వర్గాల నాయకుడు జ్ఞానేశ్వర్‌కు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఎంపీ టికెట్ ఇవ్వడం అభినందనీయం. పార్టీల కతీతంగా బీసీలందరం ఏకమై గెలిపించుకోవాలి. అధికారం, స్వార్థం కోసం పార్టీలు మారిన కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, రంజిత్‌రెడ్డిలను ఓడించాలి. కాసానిని పార్లమెంట్‌కు పంపిద్దాం.

*– వీణ, మాజీ చైర్‌పర్సన్, తాండూరు మార్కెట్ కమిటీ*



రంగారెడ్డి, ఏప్రిల్ 14 (నమస్తే తెలంగాణ) : భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 133వ జయంతి సందర్భంగా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనంలోని సమావేశ మందిరంలో ఆదివారం కలెక్టర్ శశాంక అంబేద్కర్ చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

## ఘన నివాళి



డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆదివారం జిల్లా కేంద్రంలోని రైల్వే స్టేషన్ సమీపంలో ఉన్న విగ్రహానికి వికారాబాద్ కలెక్టర్ నారాయణరెడ్డి పూల మాల వేసి నివాళులర్పించారు.

# గులాబీ దళంలో.. నూతనోత్తేజం

**జోష్ నింపిన చేవెళ్ల సభ**

- అధినేత కేసీఆర్‌కు జైకొట్టిన గులాబీ గడ్డ
- మీ వెన్నంటేనని సంకేతాలిచ్చిన అశేష జనవాహిని
- ఆది నుంచీ బీఆర్ఎస్ వెంటే ఉంటున్న చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలు
- సభ సక్సెస్‌తో కొత్త పుంతలు తొక్కనున్న లోక్‌సభ ఎన్నికల ప్రచారం
- హ్యాట్రిక్‌పై నేతల ధీమా

రంగారెడ్డి, ఏప్రిల్ 14 (నమస్తే తెలంగాణ): చేవెళ్ల గడ్డ బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు జై కొట్టింది. ఈ ప్రాంతం గులాబీకి అడ్డా అంటూ ప్రజానీకం చాటిచెప్పింది. చేవెళ్ల వేదికగా ఏ కార్యక్రమానికి పిలుపునిచ్చినా.. కదం తొక్కిన ప్రజలు ప్రభుత్వ పాలనను ఎండగట్టాలన్న పిలుపునకు సైతం స్పందించి పెద్ద ఎత్తున తరలివచ్చారు. లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా చేవెళ్ల నియోజకవర్గ కేంద్రంలో కేసీఆర్ నిర్వహించిన భారీ బహిరంగ సభ జయప్రదమై గులాబీ దళంలో నూతనోత్తేజాన్ని నింపింది. పెద్ద ఎత్తున తరలివచ్చిన అశేష జనం బీఆర్ఎస్‌కు కొండంత బలాన్ని అందించింది. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు తిరుగులేదని ఈ సభ నిరూపించడంతో చేవెళ్ల లోక్‌సభ స్థానంలో హ్యాట్రిక్ విజయం ఖాయమన్న ధీమాను నేతలు వ్యక్తం చేస్తున్నారు. కేసీఆర్ సభతో జిల్లాలో లోక్‌సభ ఎన్నికల ప్రచారం కొత్త పుంతలు తొక్కనున్నది.

### ఆది నుంచీ వెన్నంటే..

చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలు ఆది నుంచీ బీఆర్ఎస్ పార్టీ వెన్నంటే ఉంటున్నారు. ఏ కార్యక్రమం చేపట్టినా అండగా ఉంటున్నారు. చేవెళ్ల పార్లమెంట్ పరిధిలో ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలుండగా..నాలుగింటిలో బీఆర్ఎస్ విజయబావుటా ఎగురవేసి పటిష్టంగా ఉన్నది. మెజార్టీ ఓట్ల పరంగానూ కాంగ్రెస్ కంటే బలంగా ఉన్నది. కాంగ్రెస్ ఐదు నెలల పాలనలో విసిగిపోయిన ప్రజలు బీఆర్ఎస్ వైపు చూస్తుండడం క్యాడర్‌లో సంతోషాన్ని నింపుతున్నది. లోక్‌సభ ఎన్నికల ప్రచార శంఖారావాన్ని చేవెళ్ల వేదికగా కేసీఆర్ పూరించగా..ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల నుంచి ఊహించని రీతిలో ప్రజానీకం తరలివచ్చి మద్దతు పలికింది. ప్రజల నుంచి ఏమాత్రం ఆదరణ తగ్గకపోవడం..అధినేతకు జేజేలు పలకడం చూసి గులాబీ శ్రేణులు సంతోషంలో మునిగిపోయారు. పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు బీఆర్ఎస్ వెంటే ఉన్నారని చెప్పడానికి ఇదే నిదర్శనమని నేతలు పేర్కొంటున్నారు. రెండు పర్యాయాలు చేవెళ్ల ఎంపీ స్థానాన్ని కైవసం చేసుకున్న బీఆర్ఎస్ ఈ ఎన్నికల్లోనూ విజయం సాధించి హ్యాట్రిక్ కొట్టడం ఖాయమని ధీమా వ్యక్తం చేస్తున్నారు. బీఆర్ఎస్ నిలబెట్టిన బీసీ సామాజిక వర్గానికి చెందిన కాసాని జ్ఞానేశ్వర్‌ను గెలిపించుకుని చరిత్రను తిరగరాస్తామని నేతలు చెబుతున్నారు.

### కొత్త పుంతలు తొక్కనున్న ప్రచారం ..

పార్లమెంట్ షెడ్యూల్‌కు ముందు నుంచే బీఆర్ఎస్ ఇతర పార్టీల కంటే దూకుడుగా ముం దుకు సాగుతున్నది. నాయకులు సమావేశాలు, సమీక్షలు నిర్వహించి క్యాడర్‌ను ఉత్తేజ పరుస్తున్నారు. అభ్యర్థి కాసాని సైతం ప్రజలతో మమేకం అవుతున్నారు. ఇదే క్రమంలో చేవెళ్ల వేదికగా నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభ బీఆర్ఎస్ విజయవకాశాలపై తీవ్ర ప్రభావా న్ని చూపనున్నది. ఉద్వేగ పూరితంగా సాగిన కేసీఆర్ ప్రసంగం తెలంగాణ ఉద్యమం నాటి రోజులను గుర్తు చేసింది. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి భారంతో ఉన్న కార్యకర్తల్లో నైరాశ్యా న్ని వీడి పార్లమెంట్ ఎన్నికల్లో సత్తా చాటేలా కేసీఆర్ కర్తవ్య బోధ చేశారు. గులాబీ జెండా నే తెలంగాణకు నిజమైన రక్షణ అని కేసీఆర్ చేసిన వ్యాఖ్యలు ప్రజలను ఆలోచింపజేశా యి. కేంద్ర, రాష్ట్రాల్లోని బీజేపీ, కాంగ్రెస్‌ల పాలనను కండ్లముందు ఉంచగా..ఇది ప్రజల్లో చర్చకు దారి తీసింది. మొత్తంగా చేవెళ్ల సభ ప్రతి ఒక్కరిలో స్ఫూర్తిని నింపింది. ఏదిఏమైనా కేసీఆర్ సభ నింపిన జోష్‌తో గులాబీ శ్రేణుల ప్రచారం కొత్త పుంతలు తొక్కనున్నదని పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి.



చేవెళ్ల సభలో బీఆర్ఎస్‌కు జైకొడుతున్న జనం